నమస్తే తెలంగాణ

రంగారెడ్డి

I | హైదరాబాద్, ఆదివారం 22 సెప్టెంబర్ 2024 | RANGAREDDY

# మమ్మల్నే జెండా పెట్టనియ్యరా..?

**వెంకన్నగూడ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులపై రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు**

**దిమ్మెకు దిమ్మెకు మధ్య కొంత స్థలం ఉంచాలని సూచించిన బీఆర్‌ఎస్ నాయకులపై దూషణ, దాడి**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

షాద్‌నగర్, సెప్టెంబర్ 21 : ఊరికి వస్తే చంపేస్తాం..మమ్మల్నే జెండా పెట్టనియ్యరా ? ఊర్లో మీ జెండా ఉండొద్దంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ ఎస్ నాయకులపై శని వారం రెచ్చిపోయారు. ఫరూఖ్‌నగర్ మండలం వెంకన్నగూడ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటన ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె ఏర్పాటు విష యంలో వివాదం ఏర్పడింది. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన జెండా దిమ్మెను ఆనుకొని కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను నిర్మించొద్దని.. దిమ్మెకు దిమ్మెకు మధ్య కొంత స్థలం ఉంచాలని బీఆర్‌ఎస్ నాయకులు సూచించ డంతో ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు.. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పాత్లావత్ లక్ష్మణ్, పలువురు బీఆర్‌ఎస్ నాయకులపై దాడికి యత్నించి తీవ్ర పదజా లంతో దూషించారు. బాధితులు షాద్‌నగర్ ఠాణాలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా.. అక్కడ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండలాధ్య క్షుడు పాత్లావత్ సక్రూ, అతడి అనుచరులు తమపై దాడికి పాల్పడ్డారని బీఆర్‌ఎస్ నాయ కులు వాపోయారు. అకారణంగా తమపై దాడికి దిగిన కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# భూ సమస్యలు పెండింగ్‌లో ఉండొద్దు

**- షాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన రంగారెడ్డి కలెక్టర్ శశాంక**

షాబాద్, సెప్టెంబర్ 21: గ్రామాల్లో భూ సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి కలెక్టర్ శశాంక రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం షాబాద్ తహసీల్దార్ కార్యాల యాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ సమస్యలు, ధరణి రిజిస్ట్రేషన్లు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నరెడ్లగూడ, పెద్దవేడు గ్రామాలకు సంబంధించి సర్వే నంబర్లలో సమస్య ఉన్నదని తహసీల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా... పూర్తి వివరాలను పంపించా లని సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, గ్రామపంచా యతీల్లో ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమ త్తంగా ఉండాలన్నారు. ప్రతి పల్లెలోనూ పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మండలంలో రెండు ప్రభుత్వ దవాఖానలు ఉన్నాయని, వాటిని ఈ మధ్య కాలం లోనే అమెజాన్ వెబ్‌సర్వీస్ సహకారంతో అభివృద్ధి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ ఎండీ అన్వర్, ఎంపీడీవో అపర్ణ, డిప్యూటీ తహసీల్దార్ మధు, సిబ్బంది ఉన్నారు.

# కళ తప్పిన చెరువులు..

కలుపు మొక్కలతో నిండి ఉన్న నెక్నాంపూర్ పెద్ద చెరువు



- భారీ వరదలొచ్చినా జలకళ కు నోచుకోని తటాకాలు
- రంగారెడ్డి జిల్లాలోని 2,090 చెరువులకుగాను 654 చెరువుల్లో 25శాతం కంటే తక్కువ నీటి నిల్వలు
- మరమ్మతులు కరువై కోల్పోతున్న నీటి నిల్వ సామర్థ్యం
- చిక్కిశల్యమైన నీటి వనరులకు పదేండ్ల పాలనలో జీవం తెచ్చిన కేసీఆర్
- 'మిషన్ కాకతీయ'తో పునర్వైభవం
- ఈసారి సాగు నీటికీ కటకటేనా!

*జిల్లాలో ఇటీవల భారీగా వర్షాలు కురిశాయి. చెరువుల్లోకి పెద్ద ఎత్తున వరద వచ్చి చేరింది. వర్షం వెలియగానే..చెరువుల్లో నీరు సైతం ఖాళీ అయింది. వచ్చిన వరద వచ్చినట్లుగానే దిగువకు వెళ్లిపోయింది. జిల్లాలో 2,090 చెరువులుండగా.. కేవలం 173 తటాకాలు మాత్రమే ఇటీవలి వర్షాలకు అలుగు పోశాయి. పూర్తిస్థాయి నీటి మట్టంతో ఉన్నవి కేవలం 161 చెరువులు మాత్రమే. 654 చెరువుల్లో నీటి నిల్వలు అట్టడుగు స్థాయిలో ఉన్నాయి. వచ్చిన వరదతో సాగుకు ఢోకా ఉండదనుకున్న రైతాంగం ఆశ లు కొద్ది రోజులకే ఆవిరయ్యాయి. ప్రతికూల పరిస్థితుల్లో సాగును మొదలుపెట్టిన జిల్లా రైతులకు అన్నీ ప్రతిబంధకాలే ఎదురవుతున్నాయి.*

*- రంగారెడ్డి, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ)*

## కేసీఆర్ హయాంలో మారిన చెరువుల రూపురేఖలు..

అంతరించిపోతున్న జల వనరులను మళ్లీ పునరుద్ధరించాలన్న సదుద్దేశంతో కేసీఆర్ చేప ట్టిన మిషన్ కాకతీయ పథకంతో జిల్లాలోని చెరు వుల రూపురేఖలు సమూలంగా మారిపో యాయి. కాకతీయ రాజుల పాలనలో కళకళలా డిన గొలుసుకట్టు చెరువులు దశాబ్దాల కాలం తర్వాత కేసీఆర్ పాలనలో మళ్లీ జలకళను సంత రించుకున్నాయి. జిల్లాలో ఉన్న 999 చెరువు లకు మిషన్ కాకతీయ పథకం కింద పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అప్పటి ప్రభుత్వం అనుమతులను మంజూరు చేసింది. నాలుగు విడతల్లో ఈ పథకం కింద రూ.132.95 కోట్ల వరకు నిధులను వెచ్చించి 956 చెరువులను బాగు చేసింది. కట్టలపై ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను తొలగించారు. తూములకు మరమ్మ తులు చేపట్టారు. చెరువు అంతర్భాగంలో పేరు కుపోయిన పూడికనూ తొలగించారు. గత ప్రభుత్వ చర్యలతో చెరువులు పటిష్టంగా మారి భారీ వర్షాలకు సైతం చెక్కుచెదరలేదు. కానీ ఏడాదిలోనే చెరువులు కళను కోల్పోయాయి.

**జిల్లాలోని చెరువుల్లో నీటి నిల్వలు ఇలా..**

| మొత్తం చెరువులు | 0-25 శాతం | 25-50శాతం | 50-75 శాతం | 75-100 శాతం |
|---|---|---|---|---|
| | 2,090 | 654 | 453 | 460 |

## సాగు నీటికీ ఇక్కట్లేనా !


గత బీఆర్‌ఎస్ హయాంలో నీటితో కళకళలాడిన చెరువులు అడుగంటి దయనీ యంగా మారాయి. వానకాలం సాగుకు రైతు భరోసా లేక, రుణాలు అందక జిల్లా రైతాంగం ఆర్థికంగా ఇబ్బందిపడుతు న్నది. ఈ పరిస్థితుల్లోనే చెరువుల్లో నీళ్లు అం తంత మాత్రంగానే ఉండడంతో రైతులకు సాగునీటి కష్టాలు సైతం మొదలయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. జిల్లాలో చాలావరకు రైతాంగం బోరు, బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నది. భూగర్భజలాలు అంతంతమాత్రంగానే ఉండ డంతో బోర్లలో నీళ్లు తగ్గిపోనున్నాయి. అటు బోర్లలోనూ నీళ్లు లేక, ఇటు చెరువులు అడుగంటి రానున్న రోజుల్లో సాగు నీటి కష్టాలు తీవ్రతరమయ్యే అవకాశం ఉందని రైతులు ఇప్పటినుంచే ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను ప్రతి యేటా వదలడంతో మత్స్యకారులు ఉపాధి పొం దుతూ సంతోషంగా గడిపారు.

అయితే ఈసారి చెరువుల్లో అంతంత మాత్రంగానే నీటి నిల్వలు ఉండడం..ఇప్పటివరకు చెరువుల్లోకి చేప పిల్లలను వదలకపోవడంతో మత్స్య కార్మికులు సైతం ఆందోళన చెందుతున్నారు. మిషన్ కాకతీయ చెరువులకు ఆదరువు లేకపోవడంతో రాబోవు రోజుల్లో పశు పక్షాదులకు సైతం నీటి ఇక్కట్లు తప్పేలా లేవు.

## చెరువుల పటిష్టతకు చర్యలేవీ..

కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల పటిష్టతకు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో జిల్లాలో చెరువుల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే అవసరమైన పనులను చేపట్టాల్సి ఉండగా.. ఈ ప్రక్రియను ఇప్పటికీ చేపట్టలేదు. తట్టెడు పూడిక సైతం తీయలేదు. పర్యవేక్షణ కరువై చెరువు కట్టలపై కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. ఒకప్పుడు జీవధారగా ఉన్న గొలుసుకట్టు చెరువు లు వైభవాన్ని కోల్పోతున్నాయి. వేల ఎకరాలకు సాగునీరు అందించిన వనరులు కళ తప్పి ఆదరణ కోల్పోతున్నాయి. కొన్ని పూడిపోయాయి. ఇంకొన్ని ఆక్రమణల్లో కలిసిపోయాయి. మరికొన్ని ఉన్నా.. లేనట్టే అయ్యాయి. ఒక ప్పుడు విశాలంగా ఉన్న చెరువులు కాస్తా.. కాలక్రమంలో నీటి గుంటల్లా మిగిలాయి. ఉన్న ఆ కొద్ది పాటి వనరుల్లోకి వర్షాకాలంలో నీళ్లొచ్చినా నిల్వ ఉండేది కొన్ని రోజులే అన్నట్లుగా మారాయి.

షాద్‌నగర్‌లోని బొబ్బిలిగ్రామ చెరువు



# ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాలి

**రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, సెప్టెంబర్ 21 : సమాజ మార్పులో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాలని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన జరిగింది. దీనికి స్పీకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడు తూ..నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని.. అత్యాచార కేసులను పోలీసు అధికారుల సహకారం తీసుకుని త్వరగా పరిష్కరించాలని డీవీఎం సీ సభ్యులకు సూచించారు. దళితులు ఎలాంటి వివ క్షకు గురికాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం ప్రాధాన్యాన్ని కళాబృందాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిం చాలని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను పరిష్కరిం చాలన్నారు. సమావేశంలో ఎస్పీ నారాయ ణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, డీఎస్సీడీవో మల్లేశం, డీబీసీడీవో ఉపేందర్, డీటీడీవో కమలాకర్‌రెడ్డి, డీఎ ఫ్‌వో వెంకన్న, డీఎస్‌వో మోహన్‌బాబు, కమిటీ సభ్యులు అనంతయ్య, జగదీశ్, దస్తప్ప, కిరణ్ రొనాల్డ్, సురేందర్ తదిత రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

**వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి**

**పోలీసు అధికారులతో సమీక్ష**

వికారాబాద్, సెప్టెంబర్ 21 : రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించి..యాక్సి డెంట్లు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. శనివారం ఆయన ఎస్పీ కార్యాలయంలో పో లీసు అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ముందుగా జిల్లాలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న కేసు లను త్వరగా పరిష్కరించాలని.. అందుకు డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఠాణాల పరిధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాహనాల తనిఖీలు, మట్కా, జూదం లాంటి అసాం ఘిక కార్యకలపాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఐదు పద్ధతిని ప్రతి ఠాణాలోనూ పాటించాలని, కేసుల వివరా లను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలన్నారు. నిందితు లకు శిక్ష పడేలా ఇన్వెస్టిగేషన్ ఉండాలని, మహిళలపై జరుగుతున్న నేరాలపై నిర్ల క్ష్యం చేయొద్దన్నారు. కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, తాండూరు, పరిగి, వికారాబాద్ డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన జిల్లాలోని పోలీసులు అధికారులు

# ఉపాధి పనులు భేష్

**కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి అనిల్**

**రాయపోలు గ్రామంలో ఉపాధి హామీ పనుల పరిశీలన**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు బేషుగ్గా ఉన్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి అనిల్ కితాబి చ్చారు. శనివారం ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ కమిషనర్ అనితారామచంద్రన్‌తో కలిసి మండ లంలోని రాయపోలు గ్రామంలో పర్యటించి.. జరిగిన పను లను పరిశీలించారు. గ్రామంలో పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ.. సక్రమంగా పని కల్పిస్తున్నారా..? సరిగ్గా డబ్బులు చెల్లిస్తున్నారా..? తాగు నీరు, నీడ, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచుతున్నారా.. అని అడుగగా.. అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని వారు చెప్పడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కూలీల హాజరును రోజువారీగా నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా ఏ విధంగా తీసు కుంటున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన స్వచ్ఛ త హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కను నాటి నీరు పోశారు. పచ్చదనం, పరిశు భ్రతను పెంపొందించాలని, గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలె క్టర్ ప్రతిమాసింగ్, స్పెషల్ కమిషనర్ షఫీఉల్లా, జాయింట్ కమిషనర్ నర్సిం హులు, జిల్లా గ్రామీణాభివృ ద్ధిశాఖ అధికారిణి శ్రీలత, ఏపీడీలు సక్రియానాయక్, చరణ్‌గౌతమ్, సీఆర్‌డీ ప్రోగ్రాం ఆఫీసర్లు మురళి, కృష్ణమూర్తి, అంబేద్‌ఖాన్, ఎంపీడీవో వెంకటమ్మ, ఏపీవో తిరుపతిచారి, ఈసీ రవికుమార్, టీఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అలి వేలు, ఫీల్డ్ అసిస్టెంట్ యాద గిరి, ఉపాధి కూలీలు పాల్గొ న్నారు.



రాయపోల్‌లో మొక్కను నాటుతున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి అనిల్

# బోటులో షికారు..

**కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి**

కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద శనివారం పర్యాటకులు సందడి చేశారు. ఆహ్లాదకరమైన ప్రాజెక్టు అందాలను తిలకించడంతోపాటు బోటింగ్ చేస్తూ ఆనందంగా గడిపారు. సిబ్బంది పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. బోటింగ్ చేసేవారికి రక్షణగా దుస్తులను ఇచ్చారు. సెల్ఫీలు దిగుతూ పర్యాటకులు సందడి చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరిగినా వెంటనే తెలుసుకునేలా ప్రాజెక్టు పరి సర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

- ధారూరు, సెప్టెంబర్ 21

